

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త



## విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా



**నెల్లూరు రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త** ఎంపీ వేమిరెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహణ పాల్గొననున్న దాదాపు 100 కంపెనీల ప్రతినిధులు 10 వేలమందికి ఉద్యోగ అవకాశాలే లక్ష్యంగా జాబ్ మేళా సద్విని యోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో నిరుద్యోగ సమస్యకు పరిష్కారంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంప తుల సౌజన్యంతో వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో మరో మెగా జాబ్ మేళాకు రంగం సిద్ధమైంది. నెల్లూరులోని కనుపర్తిపాడులో ఉన్న వి.పి.ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ నెల 15న ఉదయం 9 గంటల నుంచి మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని వేమిరెడ్డి దంపతులు ఆకాంక్షించారు. ఇటీవల 3 నెలల క్రితం వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించగా దాదాపు 5 వేలమంది యువత పాల్గొన్నారు. వారిలో దాదాపు 1000 మంది నిరుద్యోగ యువకులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కించుకున్నారు. ఆ సందర్భంలో వేమిరెడ్డి దంపతులు మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహిస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట మేరకు మెగా జాబ్ మేళా నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. గతంకంటే గొప్పగా, మరింత మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందించే లక్ష్యంతో ఈ సారి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గారి సౌజన్యంతో దాదాపు 100 కంపెనీల ప్రతినిధులు హాజరుకానున్నారు. దాదాపు 10 వేలమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జాబ్ మేళాకు వివిధ కంపెనీలు పాల్గొననున్నాయి. ఈ జాబ్‌మేళాకు 10వ తరగతి, ఐటిఐ, డిప్లొమా, ఇంటర్మీడియట్, బి టెక్, ఎం టెక్, బిఎస్సి, బికాం, బిబిఎ, ఎంఎస్‌సి, ఎం.కాం, ఎంసిఎ, ఎంబిఎ, బి ఫార్మ్, డి. ఫార్మ్, ఎం.ఫార్మ్, నర్సింగ్, హాస్పిటల్ మేనేజ్‌మెంట్ వంటి కోర్సులు చేసిన అభ్యర్థులు అర్హులు. జాబ్ మేళాకు వచ్చు అభ్యర్థులు తమ రెజ్యూమ్స్ 10 కాపీలు, ఎడ్యుకేషనల్ సర్టిఫికేట్ల జిరాక్సులు, ఆధార్ కార్డ్ (జిరాక్సులు, పాన్ కార్డ్ జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తదితరాలు వెంట తెచ్చుకోవాల్సి ఉంటుంది.

## రాళ్లపాడు ప్రాజెక్టు వద్ద ఇద్దరు ఎమ్మెల్యేలు

### ఆయకట్టు రైతుల పంటలకు నీరు అందిస్తాం

### ఎమ్మెల్యేలు ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్



**కందుకూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త** కందుకూరు నియోజ కవర్గం రాళ్లపాడు ప్రాజెక్టు వద్ద కు డి కాలువ గేటు మరమ్మత్తులను పూర్తి చేసిన నిపుణుల బృందానికి అధికారులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్ అభి నందించారు. ప్రాజెక్టు వద్ద ఇరువు రు ఎమ్మెల్యే జరుగుతున్న మిగతా మరమ్మత్తు పనులు పరిశీలించా రు. ప్రాజెక్టు వద్దకు వచ్చిన రైతు లతో మాట్లాడుతూ ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు ఈ సీజన్లో పంటకు పుష్కలంగా నీరు అందిస్తామని, సోమశీల నుంచి ప్రాజెక్టుకు రావాల్సిన నీటి వాటాను రాళ్లపాడు ప్రాజెక్టు చేర్చేందుకు ఇద్దరం కలిసి కృషి చేస్తామని తెలిపారు. రాళ్లపాడు ఆయకట్టు రైతాంగం పనులు దగ్గరుండి పర్యవేక్షించి గేటు మరమ్మత్తులు పూర్తి చేసినందుకు ఎమ్మెల్యేలు ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్‌కి ధన్యవాదాలు తెలిపారు.

## అదానీ జూనియర్ కళాశాల నూతన భవనం భూమిపూజ



**ముత్తుకూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త** అదానీ విద్యా మందిర్‌లోని 6,7వ తరగతుల విద్యార్థులకు తరగతి గదులు, ప్రయోగశాల మరియు ఇతర సంబంధిత సౌకర్యాలతో పాటు మౌలిక సదుపాయాలను నిర్మాణంలో భాగంగా శుక్రవారం ఆర్ అండ్ ఆర్ కాలనీలో నూతన భవనానికి భూమి పూజను అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ సిఈఓ జగదీష్ పటేల్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా భవనాన్ని నిర్మించి అత్యాధునిక భవనంగా తీర్చిదిద్దనున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, మత్స్యకారుల సంఘం నాయకులను ఉద్దేశించి సిఇఒ భారతదేశంలోని అదానీ వ్యాపార సౌకర్యాల పరిసరాల్లో అదానీ గ్రూప్ తన సామాజిక విభాగం అదానీ ఫౌండేషన్ ద్వారా పిల్లలలో విద్యను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉందన్నారు. అదానీ కృష్ణపట్నం పోర్ట్ పనిచేస్తున్న కృష్ణపట్నం సైట్‌లో, అదానీ ఫౌండేషన్ 1000 మందికి పైగా పిల్లలకు ప్లే క్లాస్ నుండి క్లాస్ వరకు విద్యను అందిస్తోంది. 7వ అదానీ విద్యా మందిర్ మరియు అదానీ జూనియర్ కళాశాల ద్వారా విద్యార్థులకు విద్యను అందించడం ఆదాని చైర్ పర్సన్ డాక్టర్ ప్రీతి ఆశయం అన్నారు ఈ కార్యక్రమంలో . శ్రీనివాస్ రావు, రాజేష్ రంజన్, వేణుగోపాల్, గణేష్ శర్మ, మృత్యుంజయ్ రామ్, జయలాల్, రమేష్ బాబు వేల, కౌశల్ విజయ్ రాథోడ్ వెంకటేష్ భాస్కర్, తోపాటు గ్రామస్తులు శ్రీనివాస్, శివ, ఏడుకొండలు, వై చిన్న రమణయ్య ఆర్‌అండ్‌ఆర్ కాలనీల సంఘం నాయకులు, అదానీ విద్యా మందిర్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై జేసీకి వైయస్సార్ సిపి వినతి పత్రం



**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 13, ప్రభాతవార్త** రైతు సమస్యలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాతలకు అండగా చల్లగా నెల్లూరు కలెక్టరేట్ వద్ద శుక్రవారం పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం నెల్లూరు జిల్లా రైతాంగాన్ని ఆలోచింపజేసేలా సాగింది. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ , నాయకులు కార్యకర్తలతో కలిసి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కూటమి ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేస్తూ పెట్టుబడి సాయం ఇవ్వకపోవడం, ఉచిత పంటల భీమాని ఎత్తివేయడం, గత ప్రభుత్వంలో సచివాలయం ద్వారా ఇస్తున్న యూరియా వంటి ఎరువులకు ముందుగా డబ్బులు చెల్లించమని అడగడం వంటి సమస్యలపై మాజీ మంత్రి మరియు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా, కందుకూరు నియోజకవర్గానికి సంబంధించిన సమన్వయకర్తలు, ముఖ్య నాయకులు అందరితో కలిసి జాయింట్ కలెక్టర్‌ని కలిసి ,రైతు సమస్యలపై వినతిపత్రం అందించారు.

## కృష్ణంపల్లిలో ప్రభుత్వ భూమి కబ్జా

**ఉదయగిరి, డిసెంబర్ 13, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని కృష్ణంపల్లిలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఏకంగా జామాయిల్ మొక్కలు నాటుతున్నారు. గ్రామానికి సంబంధించిన సర్వే నెంబర్ ఏడులో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని ఓ వ్యక్తి ఆక్రమించి చదును చేసి జామాయిల్ మొక్కలు నాటుతున్నారు. ఇటీవల కొంత మంది ఆ గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమించి చదువును చేసిన విషయం తెలిసిందే. సంబంధిత రెవెన్యూ అధికారులు పట్టిపట్టనట్లు వ్యవహారిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, డిసెంబర్13, ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారానికి సాయంత్రానికి 7504క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 72.71 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 150, ఎన్ఎఫ్‌సికి 600, పెన్నా డెల్టాకు 2050, కండలేరు వరద కాలువకు1200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.858మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## రైతులకు అండగా పోరుబాట పట్టిన జిల్లా వైసీపీ నాయకులు

### దగా చేసిన కూటమి సర్కార్ పై నిరసన గళం

### ఉచిత పంట బీమాలు ఎత్తేయడం దారుణం






**నెల్లూరు రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా నేతలు సమిష్టిగా నెల్లూరు నగరంలోని వి.ఆర్.సి. సెంటర్ వరద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించి అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లారు. జిల్లా నేతల పిలుపుమేరకు రైతులు వైసీపీ నాయకులు సానుభూతిపరులు నిరసన ర్యాలీకి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా విఆర్సి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం దగ్గరికి చేరుకున్న జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ మేరిక మురళి, మాజీ నగర ఎమ్మెల్యే మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, కావాలి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి. సూళ్లూరుపే టమాజీ ఎమ్మెల్యే కిలివిటీ సంజీవయ్య, ఉదయగిరి వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఇంచార్జ్ ఆనం విజయ్ కుమార్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరంజిల్లా వైసీపీ నాయకులతో కలిసి రైతులు వైసీపీ సానుభూతిపరులు వైసీపీ కార్యకర్తలు తమ నిరసన వినిపించేందుకు వి ఆర్ సి సెంటర్ నుండి కలెక్టరేట్ కార్యాలయానికి భారీ ర్యాలీ నిర్వహించారు. రైతులకు అండగా వైసిపి నిరసన గళం లో నగర ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఎడ్ల బండిలు, బైక్‌లో ర్యాలీగా కలెక్టరేట్ వద్దకు చేరుకున్నారు. ర్యాలీలో జిల్లా పార్టీ అధ్యక్షుడు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ముందుండి ప్రభుత్వం ఆలంబిస్తున్న విధానాల్ని ఎండగడుతూ ప్లకార్డు ప్రదర్శనతో విఆర్సి సెంటర్ నుండి కలెక్టరేట్ వద్దకు నడిచి నిరసన తెలిపారు. కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న వైసిపి నేతలు నాయకులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఓట్ల కోసం ఎన్నికలవేళ రైతులకు కూటమి ప్రభుత్వం హామీలు ఇచ్చి వాటిలో కనీసం ఒక్కటంటే ఒక్క హామీను కూడా నెరవేర్చిన పాపాన పోలేదని కాకాని గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నాలుగు విడుదలగా 12,500 చొప్పున సంవత్సరానికి 50వేల రూపాయలు రైతులకు అందిస్తూ ఉచిత పంట బీమా పథకాన్ని తీసుకుని వచ్చామన్నారు, గత ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారానే ధాన్యాన్ని కొనుగోలు చేసి మూడు వారాల లోపు వారి నగదును అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందని అన్నారు. గత ప్రభుత్వంలో అలా ఉంటే ఇప్పుడు చంద్రబాబు నాయుడు గద్దెనెక్కగానే రైతులు మోసం చేయడం మొదలెట్టాడు అన్నారు. రైతులకు పెట్టుబడిగా 20,000 ఇస్తా అని మోసం చేశారన్నారు. ఉచిత పంట బీమా లేదని చేతు లెత్తేశారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని వెంటనే రైతులకు ఉచిత పంట బీమా అమలు చేయాలని పెట్టుబడి సాయం 20,000 రైతులకు అందించాలని కాకాని గోవర్ధన్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెల్లూరు రూరల్ ఇంచార్జ్ ఆనం విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ లో వ్యవసాయ ఆధారిత ప్రాంతం ఎక్కువగా ఉందని రైతులు ఎరువులు కావాలంటే రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి అగ్రికల్చర్ అధికారులు ఆధ్వర్యంలో అన్ని విధాల రైతులకు అండగా నిలిచేవారు తెలిపారు. అలాంటి పరిస్థితి ఈ ప్రభుత్వంలో లేదన్నారు. ఓటమి ప్రభుత్వం వచ్చాక రైతులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిరివిటీ సంజీవయ్య మాట్లాడుతూ రైతు సోదరులకు ఎప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని గత వైసీపీ ప్రభుత్వంలో అన్ని విధాల రైతులకు అండగా నిలిచిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ మరచి గతంలో ఉన్న ఉచిత పంట బీమా అవును నిర్వీర్యం చేసిందని తెలిపారు. పంట పెట్టుబడి సాయం అందిస్తానన్న మాట నీటి మీద బుడగల్ల మారాయని ఎద్దేవా చేశారు. కావాలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునే దాంట్లో జగన్మోహన్ రెడ్డికి సాటి ఎవరూ లేరని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీల కంటే ఎక్కువగా పథకాలు అందించి రైతు బంధు గా జగన్మోహన్ రెడ్డి మారాడని అన్నారు. అలాంటి పరిస్థితుల్లో ఇప్పటి కూటమి ప్రభుత్వం ఎన్నికలవేళ అబద్ధపు హామీలు ఇచ్చి గతినేక్కక రైతులని నిలువుల ముంచేసిందని అన్నారు. ఇకనైనా తప్పు తెలుసుకుని తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ మేరీగ మురళి మాట్లాడుతూ ప్రజలకు రైతులకు ఇది రైతు ప్రభుత్వం అని మాయ మాటలు చెప్పి గద్దినక్క కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఒకటి నెంవేర్చలేదని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడ్డాక దౌర్జన్యాలు రౌడీయిజాలు ఎప్పుడు లేని విధంగా ఎక్కువైపోయాయని అన్నారు. కూటమి ప్రభుత్వం కుటుంబ ప్రభుత్వంగా మారిపోయిందని ఎద్దేవా చేశారు. గతంలో జగన్మోహన్ రెడ్డి కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సంక్షేమ పథకాలు అందించారని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ నెల్లూరు నగర ఇంచార్జ తర్వాత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఈ హామీ ప్రభుత్వం వచ్చాక అమలు చేయలేకపోతుందని అన్నారు. తల్లికి వందనం పేరుతో చిన్నారులకు ఇస్తానన్న డబ్బులు ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆడబిడ్డ నిధి కింద ప్రతి ఆడబిడ్డకు 15,000 ఇస్తానన్న మాట ఇప్పుడు ఏమైందని ప్రశ్నించారు. రైతులకు 20,000 ఇస్తానని చెప్పి మోసం చేయలేదా..? అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ ఇస్తానని చెప్పి ఇవ్వకుండా విద్యార్థులు మోసం చేశాడని తెలిపారు. నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారని తెలిపారు. అలాగే ఉద్యోగులు కూడా మోసం చేశారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల్ని నెట్టు నిలవలా ముంచిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కూటమి ప్రభుత్వం మాత్రమేనని తెలిపారు. అధికారం కోసం ఇన్ని అబద్ధాలు చెప్పాల్నా అనే పరిస్థితి ఈ కూటమి ప్రభుత్వంని చూస్తుంటే అనిపిస్తుందని అన్నారు. ఇకనైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి మాట నిలుపుకోవాలని లేదంటే పోరాటం ఉదృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. జిల్లా జాయింట్ కలెక్టర్‌కి వినతి పత్రం అందించిన జిల్లావైసీపీ నాయకులు నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతు నిరసన గళం చేపట్టిన అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ ఐఎఎస్‌కి రైతుల సమస్యలపై వినతి పత్రం అందించారు.

## అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతు వినోద్‌కుమార్ మృతి



**గుడ్లూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త** మండల పరిధిలోని చేవూరు గ్రామంలో పరిశ్రమల శాఖ డిప్యూటీ కలెక్టర్ టి.పద్మావతి నిర్లక్ష్యం కారణంగా తమ భర్త మృతి చెందారని మృతుని భార్య మౌనిక ఆరోపించారు. వివరాలు ప్రకారం రామాయపట్నం పోర్టు అనుసంధానంగా పరిశ్రమల అభివృద్ధి కోసం చేవూరు రైతుల వద్ద నుండి భూములు ప్రభుత్వం 3 సంవత్సరాల నుండి సేకరించింది. ఇందులో భాగంగా చేవూరు గ్రామానికి చెందిన నక్కల వినోద్ కుమార్(35) తన భూమిని 5.47 సెంట్లు ప్రభుత్వానికి ఇవ్వడానికి ఒప్పుకున్నారు. 2.22 సెంట్లు భూమికి నష్టపరిహారం చెల్లించారు. ఈ ప్రక్రియ జరిగేటప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు వచ్చారు. దీనిలో చేవూరు గ్రామంలోని లోకల్ నాయకుల వ్యతిరేకత వలన నక్కల వినోద్ కుమార్ ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం జెండా కప్పుకున్నారు. దీంతో అప్పుడు ప్రజాప్రతినిధులు తమ భూములకి సంబంధించిన నష్టపరిహారం ఇవ్వకుండా డిప్యూటీ కలెక్టర్ టి.పద్మావతి మీ ఒత్తిడి తేవడంతో ఆమె వినోద్ కుమార్ భూములకు నష్టపరిహారం ఇవ్వలేదని వినోద్ కుమార్ వాట్సప్ గ్రూపుల్లో తన చావుకి జాయింట్ కలెక్టర్ పద్మావతి కారణమని వాట్సప్ గ్రూపుల్లో గత 15 రోజుల నుండి వైరల్ అవుతూనే ఉంది. అయితే ఏ అధికారి గానీ, ఏ ప్రజా ప్రతినిధులు కాని ఈ విషయంపై పట్టించుకోలేదు. దీంతో వినోద్ కుమార్ మనస్థాపానికి గురై తన పరిస్థితి ఇంతేనేమోనని శుక్రవారం తెల్లవారుజామున ఉరి వేసుకుని మృతి చెందారు. ఇతనికి భార్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ చేవూరు వినోద్ కుమార్ గృహానికి చేరుకుని వినోద్ కుమార్ మృతదేహానికి నివాళులర్పించారు. వినోద్ కుటుంబానికి అండగా ఉంటాః ఎమ్మెల్యే పరిశ్రమల కోసం భూములు ఇస్తే పరిహారం ఇవ్వలేదంటూ మనస్థాపంతో మృతి చెందిన నక్కల వినోద్ కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. వినోద్ మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కుమార్తె లాస్య, కుమారుడు మోహన్ కృష్ణలను ఎన్టీఆర్ స్కూల్లో చేర్పించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పరంగా రావాల్సిన నష్టపరిహారాన్ని అందజేస్తామన్నారు. అధికారులు తప్పిదం ఉంటే చర్యలు తీసుకుంటామని ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు లోకేష్ దృష్టికి తెలియజేశామని అంతే కాకుండా పార్టీ కూడా అండగా ఉంటుందన్నారు. భూమి నుంచి రైతులు ఎటువంటి కష్టం రానీయమన్నారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ బదులు జనగణలో నాగరాజు ఎక్స్ ఎంపీపీ పొట్టేలు మురళి తదితరులు ఉన్నారు. పరిహారం త్వరగా అందిస్తాంః సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ మృతుడు రైతు వినోద్‌కు చెందిన ఐదు ఎకరాల 47 సెంట్లు ఇంకా రెండు ఎకరాలు 27 సెంట్లకి పరిహారం రావాలని ఈ భూముల్లో కొంత భాగం కోర్టులో ఉందని, త్వరగా స్టే వికెట్ చేసి పరిహారం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.



## ర్యాగింగ్ చేయడం నేరం : జీవితాలను నాశనం చేసుకోవద్దు



**నెల్లూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త-వైద్యం** ర్యాగింగ్ చేయడం నేరమని, తద్వారా సాటి విద్యార్థుల జీవితాలు బుగ్గిపాలవుతున్నాయని ఏఎస్పీ సౌజన్య తెలిపారు. శుక్రవారం నగరంలోని నారాయణ దంత వైద్యకళాశాలలోని మొదటి, రెండు, మూడో సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థులకు ర్యాగింగ్ వల్ల జరిగే అనర్థాలు, కష్ట, నష్టాలు గురించి అవగాహన సదస్సు జరిగిది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ సాటి విద్యార్థులను ర్యాగింగ్ పేరుతో వారిని చేతుల ద్వారా మాటల ద్వారా, ఇతర ఏ కారణాల వల్ల ఇబ్బంది పెట్టడం చట్టవిరుద్దం అన్నారు. ర్యాగింగ్ భూతానికి సున్నితమైన మనస్తత్వం గల అనేక మంది విద్యార్థినీ, విద్యార్థులు బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మేరకు ర్యాగింగ్ తగ్గుముఖం పట్టినప్పుడు అక్కడక్కడ వివిధ రూపాల్లో ర్యాగింగ్ కనిపిస్తూనే ఉందన్నారు. ర్యాగింగ్ చేసిన వారితో పాటు చుట్టు పక్కల ఉన్న సహచరులు నవ్వినా, ప్రోత్సహించినా వారందరూ శిక్షార్హులేనన్నారు. ప్రధానంగా మెడికల్ కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాల్లోనే ఎక్కువగా ర్యాగింగ్ ఉందన్నారు. ర్యాగింగ్ తీవ్రతను బట్టి 20 ఏళ్ల జైలు శిక్ష కూడా పడుతుందన్నారు. అంతే కాకుండా వైద్య సర్టిఫికేట్లపై కూడా ర్యాగింగ్ ముద్ర వేస్తారన్నారు. దీంతో డాక్టర్ కావాలనే కలలు సైతం నాశనం అవుతాయన్నారు. సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులతో స్నేహభావంగా మెలగాలన్నారు. ఎవరైనా ర్యాగింగ్ చేస్తే కళాశాలల యాజమాన్యానికి ధైర్యంగా తెలపాలన్నారు. యాజమాన్యం పట్టించుకోకపోతే పోలీసులకు 112, 100 నెంబర్లకు కాల్ చేయాలన్నారు. అప్పుడు తామే వచ్చి దర్యాప్తు చేసి తప్పు చేసిన వారి తాట తీస్తామన్నారు. అలాగే కళాశాలల్లోని కొంత మంది గంజాయి, కొకైన్ లాంటి మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారన్నారు. పొగతాగడం, మద్యం తాగడం లాంటి మరలక్షణాలు రానియ్యకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు, రూరల్ సీఐలు సుబ్బారావు, వేణు, రూరల్ ఎస్సై లక్ష్మణరావు, డెంటల్ కళాశాల డీన్ శివకుమార్, వైద్యకళాశాల ఏజీఎం భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పొలంలో ఘర్షణ ఒకరికి తీవ్ర గాయాలు



**అనుమసముద్రంపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త** : ఏఎస్‌పేట మండలం అనుమసముద్రం గ్రామానికి చెందిన బొద్దుకూరు ప్రసాద్‌రెడ్డి అన్న కొడుకులు బొద్దు కూరు అశోక్‌రెడ్డి, బొద్దుకూరు వివేక్ొండ్డిలు పొలంలోని కాలువ విషయం లో పాతగొడవలు మనసులో పెట్టుకొని శుక్రవారం ఉదయం పొలంలో ఘర్షణపడి చలకసారతో దాడిచేయగా బొద్దుకూరు ప్రసాద్‌రెడ్డి కి తలపై కుడి కాలుకు రక్తగాయాలు కాగా బొద్దుకూరు ప్రసాద్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తీవ్ర గాయాలు కావడంతో క్షతగాత్రుడిని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి వైద్యుల సలహామేరకు నెల్లూరుకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చెస్తున్నట్లు ఎస్ఐ ఎ.సైదులు తెలిపారు.

## క్యామ్రీ హైబ్రీడ్ ఎలక్ట్రిక్ వాహనాన్ని ఆవిష్కరించిన టొయోటా

**నెల్లూరు,డిసెంబరు13 ప్రభాతవార్త-విద్య :** అత్యంత ప్రజాదరణ పొందిన తమ సంస్థనుండి క్యామ్రీ హై బ్రీడ్ ఎలక్ట్రిక్‌వాహనాన్ని విడుదల చేయటం సంతోషంగా ఉందని టొయోటా కిర్లోస్కర్ మోటార్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మసకాజు యోషిమురా పేర్కొన్నారు. శుక్రవారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతు గ్లోబల్ ఎన్విరాల్‌మెంట్ చాలెంజ్ 2050కు అనుగుణంగా తమ నూతన క్యామ్రీ హైబ్రీడ్ ఎలక్ట్రిక్ వాహనాన్ని రూపొందించటం జరిగిందన్నారు. 2.5లీటర్ల డైనమిక్ ఫోర్స్ ఇంజన్, 221 టార్స్, 3200ఆర్‌పిఎంని ఉత్పన్నంచేస్తుందన్నారు. అన్నీ డ్రైవింగ్ మోడ్స్‌కు అనుగుణంగా దీనిని రూపొందించటం జరిగిందన్నారు. 5వ తరం నూతన టెక్నాలజీ, అత్యధిక సామర్థ్యం గల లియాన్ బ్యాటరీ ఇందులోజోడించటం జరిగిందన్నారు. అలాగే 169కిల్లోవాట్స్‌తో 25.9 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుందన్నారు. బారతదేశంలో రోడ్లకు ఇది నూరుశాతం సరిపోతుందని స్పష్టంచేశారు. ఈ నూతన వాహనంలో బ్యాటరీకి 8 సంవత్సరాలు లేదా లక్షా అరవైవేల కిలోమీటర్ల వాటంరీని ఇవ్వటం జరిగిందన్నారు. టోయోటా సేఫ్టీ 3.0 ఈ వాహన ప్రత్యేకత అని అందరూ దీనిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జీఎం తదాషి అసజుమా,ఉపాధ్యక్షులు శబరి మనోహర్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనపరిశీలన



**వలేటివారిపాలెం డిశంబరు 13, ప్రభాతవార్త** : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని ఉపాధ్యాయులు తిరుపతిరావు,మాధవిలు అన్నారు.మండలంలోని కలవళ్ల ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న మధ్యాహ్న భోజనం పథకం తీరుతెన్నులను శుకృవారం వారు నిశితంగా పరిశీలించారు.నిత్యం సుమారు 30మంది విద్యార్థులు ఈ భోజన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుంటున్నట్లు తెలిపారు.శుచిశుభ్రత నాణ్యతాప్రమాణాలుతో కూడిన పదార్థాలను మెనూ ప్రకారం వండి వడ్డిస్తున్నట్లు ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## వైభవంగా సప్తన తిరుమంజనం



**కోవూరు, డిసెంబరు 13 ప్రభాతవార్త :** కోవూరులో వెలసియున్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో స్థపన తిరుమంజనం, కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రాత:కాలమునే స్వామి వారికి ప్రత్యేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజచార్యుల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు, రాఘవాచార్యులు, భానుస్వామి, నందకుమార్ స్వామి, సుబ్బయ్యస్వామి తదితరులు ఉన్నారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని పూలంగిసేవ, పల్లకీసేవ కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు.

## వైభవంగా అన్నదానం



**కోవూరు, డిసెంబరు 13 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మార్గశిర మాస శుక్రవారం పర్వదినం సందర్భంగా ఆలయంలో హనుమత్ వ్రత కార్యక్రమాలను అత్యంత వేడుకగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఈ వ్రత కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు, భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామసభలు పారదర్శకంగా నిర్వహించాలి




**కోవూరు, డిసెంబరు 13 ప్రభాతవార్త :** గ్రామాల సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణా తరగతులను గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పూర్తిగా అవగాహన చేసుకుని వాటిని అమలు చేసేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఏపీఎస్ఐఆర్‌డీ పీఆర్ రాష్ట్ర పరిశీలకులు ఏ. రమేష్ అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై గ్రామ సర్పంచ్‌లకు, మండల స్థాయి అధికారులకు, గ్రామ సచివాలయ ఉద్యోగులకు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పనిసరిగా గ్రామ సభలు నిర్వహించి గ్రామాల్లో ప్రజలకు ప్రధానంగా అవసరమైన మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా పంచాయతీలు తయారు చేసుకునే ప్రాణాళికలు గ్రామానికి , ప్రజల అభివృద్ధికి అవసరమైనవిగా ఉండేలా తగు చొరవ తీసుకో వాలన్నారు. అందుబాటులో ఉన్న వనరులను బట్టి అత్యంత ప్రాధాన్యత గల అవసరాలను గుర్తించి వాటిపైనే దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ పంచాయతీలోని ప్రజల అవసరాలను తెలుసుకుని వారి అవసరాలను తీర్చేందుకు చేయాల్సిన పనులను గుర్తించి ఒక చోట రాసుకోవడమే ఈ ప్రణాళిక అన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రతి కుటుంబానికి జీవనోపాధి అవకాశాలు మరుగుదొడ్డి , రక్షితనీరు, నిరంతర విద్యుత్ సదుపాయాలతో కూడిన గృహ వసతి ఉండాలన్నారు. బాల్య వివాహాలు నివారించడం, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక వసతులు పూర్తిగా ఉండడం, ఘన, ద్రవ, వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకుని సూక్ష్మ సంస్థల సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీహరిరెడ్డి సూచించారు. అనంతరం వీడియో ద్వారా శిక్షణలో పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, శిక్షకులు ప్రసాద్, యస్థాని, తదితరులు ఉన్నారు.

## రైల్వేమజ్దూర్ యూనియన్ విజయోత్సవాలు




**బిట్రగుంట డిసెంబర్ 13 ప్రభాతవార్త:** బిట్రగుంట లో శుక్రవారం ఇటీవల జరిగిన యూనియన్ గుర్తింపు ఎన్నికలలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ కు పలు రైల్వే జోనల్ పరిధిలో భారీ మెజారిటీ రావడంతో రైల్వే కార్యాలయాలువద్ద యూనియన్ నేతలు స్వీట్లు పంపిణి చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సి డబ్ల్యూ, ఐఓ డబ్ల్యూ, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ కార్మికులు తో పాటు అధ్యక్ష, కార్యదర్శులు మద్దిబోయిన శేఖర్, సి హెచ్. వెంకటేశ్వర్లు రైల్వే అధికారులు పాల్గొన్నారు.

## ఆర్‌ఆర్‌లో ఘనంగా నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ డే




**బిట్రగుంట డిసెంబర్ 13 ప్రభాతవార్త:** బోగోలు మండలం కడనూతల గ్రామంలో లోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో "నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ డే" ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి అన్ని విభాగాలు అధిపతులు అతిధులుగా పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గురించి వివరిస్తూ ఎనర్జీ కన్జర్వేషన్ అనగా ఎనర్జీని పొదుపు చేయటమే, కాపాడటమే, రక్షించడమే, అంటే ఎనర్జీని అవసరం మేరకు మాత్రమే వాడుకోవాలి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందుగా విద్యార్థిని విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్ మరియు వ్యాసరచన పోటీ నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన వారికి ప్రశంసా పత్రం తో పాటు బహుమతులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ ఈ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి, పివి. రామ్ కుమార్ తో పాటు అన్ని విభాగాల అధిపతులు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## చేవూరులో మృతి చెందిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**- సీపీఎం గూడ్లూరు ఏరియా కమిటీ డిమాండ్**

**గుడ్లూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా నక్కల వినోద్ అనే రైతు మృతి చెందారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ గుడ్లూరు ఏరియా కమిటీ, చేవూరు గ్రామ కమిటీ, మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించింది. నక్కల వినోద్‌కు నాలుగు ఎకరాల 89 సెంట్లు భూమి ఉంది. ఈ భూమి మొత్తం భూసేకరణలో ఇస్తానని అంగీకారం తెలిపారు. రెండు ఎకరాల 60 సెంట్లు నష్టపరిహారం చెల్లించారు. మిగతా రెండు ఎకరాల 23 సెంట్లు, కావలి ఉన్న భూ సేకరణ ఆఫీసు చట్టూ కాళ్ల అరిగేలా తిరుగుతున్నప్పటికి అధికారులు పట్టించుకోలేదు. మీరు నష్టపరిహారం ఇస్తేనే నా అప్పులు తీర్చుకోగలను అని అధికారులను వేడుకున్నారు. అయినా కూడా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి ఆ రైతు గోడు పెడచెవిన పెట్టింది. ఈ నెంబర్ కోర్టులో పెండింగ్లో ఉంది, కోర్టు పెండింగ్ అయితేనే ఇస్తామని అధికారులు తెగేసి చెప్పారు. ఇక చేసేది ఏమి లేక వారం రోజులు ముందే, పద్మావతి మేడం గారి చర్యల కారణంగా నేను ఆత్మహత్య చేసుకుంటున్నానని అందరికి మెసేజ్‌లు పెట్టారు. కాని ప్రభుత్వం స్పందించలేదు. అధికారులు స్పందిచలేదు. ఇక చేసేదేమి లేక వినోద్ అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. వినోద్ ఆత్మహత్య ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని సీపీఎం పేర్కొంది. ముందుగా ప్రభుత్వం గనుక చర్యలు తీసుకుని ఉంటే, ఈ రోజు వినోద్ మరణించేవాడు కాదని పేర్కొంది. కోర్టులో ఒక రైతు కేసు వేస్తే ఆ రైతు వరకే పెండింగ్లో పెట్టాలి, ఆ సర్వే నెంబర్ మొత్తం పెండింగ్లో పెట్టడం ఎంత వరకు న్యాయమని సీపీఎం ప్రశ్నిస్తుంది. చేవూరులో 224 ఎకరాల భూమి పరిష్కారం కాక రైతులు నానా అవస్థలు పడుతున్నారని వెంటనే ఇవ్వాలని సీపీఎం కోరుతుంది. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి, 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, వినోద్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, వారిద్దరి బిడ్డలకు, ఉద్యోగాలు వచ్చేంతవరకు ఉచితంగా విద్య అందించాలని, ఆత్మహత్యకు కారణమైన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని, రైతులు భూ సేకరణలో ఇబ్బంది పడకుండా 224 ఎకరాలు పెండింగ్‌లో పరిష్కరించాలని, పట్టా భూములతో సమానంగా ప్రభుత్వ భూములకు అసైన్డ్‌భూములకు చెరువు పోరంబోకు భూములకు కూడా నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం గుడ్లూరు ఏరియా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, చేవూరు సీపీఎం కార్యదర్శి, ఇరువురి బ్రహ్మయ్య, సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వర్లు, గుడ్లూరు శాఖ కార్యదర్శి కొట్టే వెంకయ్య, గుత్తి మల్లిఖార్జున, చేవూరి రాజగోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**బిట్రగుంట డిసెంబర్ 13 ప్రభాతవార్త:** బోగోలు మండలంలోని నాలుగు సబ్ స్టేషన్ల పరిధిలో శనివారం సబ్ స్టేషన్ల మెయింటెనెన్స్ కోసం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ట్రాన్స్కో ఏఈ జడ రాయి తెలిపారు. శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని కావున వినియోగదారులు తమకు సహకరించాలని సూచించారు.

## వేధింపులపై మహిళ ఫిర్యాదు

**నెల్లూరు క్రైమ్, సంబర్ 13 ప్రభాతవార్త :** తరచూ వేధింపులకు గురి చేస్తున్న ఓ వ్యక్తిపై అవివాహిత ఫిర్యాదు మేరకు చిన్న బజార్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. స్థానిక సి ఏ ఎం హైస్కూల్ ప్రాంగణంలో నివసిస్తున్న ఓ అవివాహిత పట్ల అదే ప్రాంగణంలో నివసిస్తున్న అమృత రావు అనే వ్యక్తి తరచూ దూషిస్తూ వేధింపులకు గురి చేస్తుండేవాడు. గతంలోనూ ఆమె ఈ ప్రబుద్ధుడి చేష్టలపై పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు అమృతరావును హెచ్చరించారు. అయినప్పటికీ అతని ప్రవర్తనలో ఎటువంటి మార్పు రాకపోగా ఈ నెల 12న సదరు మహిళాపై అనుచితంగా ప్రవర్తించాడు. దీంతో ఆమె చిన్న బజార్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అదుపు తప్పిన స్కూటీ యువకుడు మృతి

**కోవూరు డిసెంబర్ 13 ప్రభాతవార్త :** ఇంటి నుండి నెల్లూరుకు సామానకు కోసం స్కూటీపై బయలు దేరని ఓ యువకుడు జాతీయ రహదారిలో స్కూటీ అదుపు తప్పడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. శుక్రవారం సాయింత్రం రామన్నపాళెం గేటు సమీపంలో ఈ దుర్ఘటన జరిగింది. కోవూరు ఎస్ఐ రంగనాద్‌గౌడ్ సమాచారం మేరకు కొడవలూరు మండలం టపాతోపు గ్రామానికి చెందిన పుల్లా కృష్ణా కిషోర్ (38) తన స్కూటీలో నెల్లూరుకు సామాన్లు తెచ్చేందుకు శుక్రవారం సాయింత్రం బయలు దేరాడు. ఈనేపద్యంలో జాతీయ రహదారి రామన్నపాళెం గేటు సమీపంలో స్కూటీ అదుపు తప్పి రోడ్డుపైన కింద పడి తీవ్రగాయాలు అయ్యాయి అక్కడిక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న కోవూరు ఎస్ఐ రంగనాద్‌గౌడ్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకోని మృతదేహాన్ని పరిశీలించి మృత దేహాన్ని పోస్టు మార్టరంకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రెవిన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి




చేజర్ల డిసెంబర్ 13 ప్రభాతవార్త : గ్రామాల్లో రెవిన్యూ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు ఆర్‌డిఓ పావని కోరారు. ఈ సందర్భంగా మండలంలోని నాగుల వెలటూరులో శుక్రవారం జరిగిన రెవిన్యూ సదస్సులో పాల్గొనడం జరిగింది. అనంతరం ఆర్‌డిఓ మాట్లాడుతు గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలందరు రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు.రెవిన్యూ సమస్యల కోసం పలు అర్జీలు రెవిన్యూ సదస్సులు వినతులు వచ్చాయి. ఈకార్యక్రమంలో తహసిల్దారు మురళీ తెలుగుదేశం పార్టీ నాయకులు వేలూరు కేశవ చౌదరి పారా రవీంద్రనాయుడు, సచివాలయ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి



**ఉలవపాడు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక తహశీల్దార్ లావణ్య ప్రజలకు సూచించారు. శుక్రవారం మండలంలోని కరేడులో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పలు భూ సమస్యలపై రైతులు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ భూ సమస్యలపై అర్జీలు ఇచ్చే రైతులంతా సదరు భూమిపై గల పూర్తి హక్కు పత్రాలను అందజేయాలని కోరారు. సుమారు 14 మంది వివిధ సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. సచివాలయ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బందికొరతలో కలవళ్ల సచివాలయం ఇబ్బంది పడుతున్న ప్రజలు

**వలేటివారిపాలెం డిశంబరు 13, ప్రభాతవార్త :** మండలంలోని కలవళ్ల గ్రామసచివాలయం సిబ్బంది కొరతతో కొట్టుమిట్టాడుతుంది.కేవలం ఇద్దరు ముగ్గురుతో నడుస్తుంది.వీరు సైతం సకాలంలో విధులకు హాజరు కావడంలేదు.దీంతో ప్రజలు సచివాలయం చుట్టూ తిరుగుతున్నారు. మండల కేంద్రంకు సుదూరంలో ఉండడంతో పర్యవేక్షణ అధికారులు పట్టించుకోవడం లేదు.దీంతో సిబ్బంది నిర్లక్ష్యం,అశ్రద్ధ కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. పైగా ఈ




సచివాలయం సిబ్బంది కొరతతో కొట్టుమిట్టాడుతుంది.ఈ సచివాలయంలో 11మంది ఉండాల్సి ఉండగా కేవలం 5గురు మాత్రమే ఉన్నారు.మిగిలిన పోస్టులు అనగా పంచాయతీ కార్యదర్శి,ఇంజనీరింగు అసిస్టెంటు,సర్వేయర్,వీఆర్‌వో,వ్యవసాయశాఖ అసిస్టెంటు, వెల్ఫేర్ అసిస్టెంటు ఖాళీగా ఉన్నాయి.ఉన్న 5గురిలో ఎపుడూ ఒకరిద్దరు సెలవులో ఉంటారు.ఇకపోతే కేవలం ఇద్దరుముగ్గురు మాత్రమే విధుల్లో ఉండడం గమనార్హం. వీరు సైతం కందుకూరులో నివాసం ఉంటారు.సకాలంలో విధులకు రారు.ఎపుడు వస్తారో..ఎక్కడుంటారో తెలియదు.సచివాలయ వ్యవస్థ నిర్వహణలో అధికారులు విఫలం అవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వం ప్రజాసంక్ష మంనిమిత్తం రకరకాల సేవలను సచివాలయాల ద్వారా ప్రజలకు అందిస్తుంది. ఇందునిమిత్తం పలువురు అర్జీదారులు సచివాలయం చుట్టూ తిరుగుతున్నారు. ఇందులో బాగంగానే శుక్రవారం 12.30గం॥ ప్రాంతంలో వెటర్నరి అసిస్టెంటు రఫి,మహిళా పోలీస్ శైలజ మాత్రమే విధుల్లో కనిపించారు.పలువురు అర్జీదారులు వివిధ పనులపై సచివాలయం వద్ద పడిగాపులు కాస్తున్నారు.ఇప్పటికైన ఉన్నతాధికారులు నిజానిజాలుపరిశీలించి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా పలువురు సూచిస్తున్నారు.

## నిరోద్యోగ యువత మెగా జాబ్ మేళాని సద్వినియోగం చేసుకోండి - కొండా వెంకయ్య




**నెల్లూరు డిసెంబర్ 13 ప్రభాతవార్త** : నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో యువతకు ఉపాధి కల్పన ధ్యేయంగా పదివేల మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పనే లక్ష్యంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు శాసనసభ సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు కనుపర్తిపాడులోని వీ పి ఆర్ కన్వెన్షన్ సెంటర్లో 15వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు 100కు పైగా ఐటీ కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు , ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జిల్లాలోని నిరోద్యోగ యువత మరియు కోవూరు నియోజకవర్గ యువత తరపున కోరుకుంటూ కొవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆంధ్రప్రదేశ్ అన్ ఎంప్లాయిస్ ప్రొటెక్ట్ అండ్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ చైర్మన్ కొండా వెంకయ్య ఈ సందర్భంగా తెలియజేశారు.

## హాజరయ్యే విద్యార్థుల సంఖ్య ప్రకారం చైల్డ్ ఇన్ఫో నందు రోల్ నమోదు ఉండాలి



**ఉదయగిరి, డిసెంబర్ 13, ప్రభాతవార్త** : మండల విద్యాశాఖాధికారి 1 షేక్ మస్తాన్‌వలి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఉదయగిరి బీసీ తెలుగు, బీసీ ఉర్దూ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖా ధికారి మాట్లాడుతూ స్వీయ మదింపు పరీక్ష అనంతరం విద్యార్థుల సామార్థ్యా లను పరిసరాల విజ్ఞానం విషయంలో పరిశీలిస్తూ విద్యార్థుల సామర్థ్యాలు బాగున్నాయని, విద్యార్థులు ఫిక్టోరల్ డిక్షనరీలు, పాఠశాల గ్రంథాలయ పుస్తకాలు ప్రతి రోజు చదివే విధంగా చూడాలని అంతే కాకుండా ఉన్నత తరగతుల విద్యార్థులకు ఒక నెలలో జరిగిన బోధన అంశాలపై ఆ నెల చివరి రోజుల్లో క్విజ్ పోటీలు, సెమినార్స్ నిర్వహించాలని తెలియజేశారు. దీర్ఘ కాలంగా అనగా ఒక నెల రోజుల నుండి పాఠశాలకు హాజరు కాని విద్యార్థుల వివరాలను తీసుకుని చరవాణి ద్వారా లేదా వారి ఇంటికి వెళ్లి పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని లేని పక్షంలో వారిని డ్రా బాక్స్ నందు ఉంచాలని తెలియజేశారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంను పరిశీలిస్తూ ఇదే విధంగా ప్రతి రోజు రుచి శుచికరంగా మెనూ ప్రకారం భోజనం తయారు చేయాలని మధ్యాహ్నం భోజన నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.నాగయ్య, షేక్ సర్దార్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## సింహపురి యునైటెడ్ క్యారల్స్‌ను విజయవంతం చేయండి



**నెల్లూరు,డిసెంబరు13 ప్రభాతవార్త-విద్య :** ఈనెల 16న సింహపురి అసోసియేట్స్ ఇన్ క్రైస్ట్ ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు జనన సందేశాన్ని సంగీతం ద్వారా నిర్వహించనున్న సింహపురి యునైటెడ్ క్రైస్ట్ ను అందరూ పాల్గొని విజయవంతం చేయా ్యలని బిషప్‌మోస్ట్ రెవరెండ్ ఎండి.ప్రకాశం పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని స్దానిక సంతపేటలో గల బిషప్‌నివాసంలో క్యారల్స్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్బంగా బిషప్ మాట్లాడుతు నగరంలో క్రైస్తవులు క్రిస్మస్ ఆనందాన్ని అందరికి అందించేందకు ముందుకు రావాలన్నారు. కలసి కట్టుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేయ్యాలన్నారు.సింహపురి అసోసియేట్స్ ఇన్‌క్రైస్ట్ సంస్ద ఛైర్మన్ జి.అరుణ్‌కుమార్ మాట్లాడుతు నగరవాసులు అందరికి క్రిస మ్‌స్ ఆనందాలను పంచాలనే ఈ యునైటెడ్ క్యారల్స్‌ను అనేక సంవత్స రాలుగా నిర్వహిస్తున్నామన్నారు.16న సాయంత్రం 6.30 గంటలకు ఎబిఎం కాంపౌండ్ నుండి ఈ యాత్ర ప్రారంభం అవుతుందని అందరూ పాల్గొని క్యారల్స్‌ను విజయవంతం చేయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘ నేతలు ఇన్నయ్య, సురేంద్రబాబు, రాజశేఖర్, సందీప్, విద్యాధర్, మహేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ మోహన్ క్రిష్ణ



**బిట్రగుంట డిసెంబర్ 13 ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామానికి చెందిన వృత్తి రీత్యా టీచర్ అయిన వల్లెపు మోహన్ క్రిష్ణ తిరుపతి జిల్లాలో పనిచేస్తూ సొంతగ్రామానికి వచ్చిన తను మతిస్థిమితం లేక రోడ్ మీద తిరుగుతున్న అనాధమహిళ ను చూచిన వెంటనే ఆదరణ కేంద్రం డైరక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు ను సంప్రదించి తన సొంత ఖర్చులతో ఆటో లో తీసుకొచ్చి ఆదరణకేంద్రంలో శుక్రవారం చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మోహన్ క్రిష్ణ మాట్లాడుతూ ఒక మహిళను కాపాడటం నాఅదృష్టంగా బావిస్తున్నానని ఎంతోమంది అనాథలను చేరదీసి ఆదరిస్తున్న సింహాద్రి భవానిలను అభినందిస్తున్నానన్నారు.

## వైభవంగా హనుమత్ వ్రతం



**కోవూరు, డిసెంబరు 13 ప్రభాతవార్త :** కోవూరులో వెలసియున్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో ఆదివారం హనుమత్ వ్రత కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్దలతో చేపట్టారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రాత:కాలమునే స్వామి వారికి ప్రత్యేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజచార్యుల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో, అర్చ, పుణ్యాహవచం కార్యక్రమాలను భక్తిశ్రద్దలతో చేపట్టారు. అనంతరం కోదండరామస్వామి దేవస్థాన ఆలయ ప్రధాన



అర్చకులు శ్రీకాంత్‌చార్యులు ఆధ్వర్యంలో స్వామి వారి హనుమత్ వ్రతాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రుత్వికులు హనుమత్ వ్రత విధానాన్ని చేపడితే వచ్చే పుణ్యఫలాలను వ్రతంలో పాల్గొన్న దంపతులకు వివరించారు. అనంతరం హనుమత్ గాయిత్రీ హోమాన్ని పూర్ణాహుతి కార్యక్రమాలను భకి ్తశ్రద్దలతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు భానుస్వామి, రాఘవాచార్యులు, ఫణీంద్రస్వామి , నందకుమార్ స్వామి, సుబ్బయ్యస్వామి తదితరులు ఉన్నారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని పూలంగిసేవ, పల్లకీసేవ కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు.

## ఎన్నికలు సజావుగా నిర్వహించండి



**కోవూరు, డిసెంబరు 13 ప్రభాతవార్త :** కోవూరు మండలానికి సంబంధించి 3 టీసీలకు గానూ శనివారం జరగనున్న సాగునీటి సంఘాల ఎన్నికలను సజావుగా నిర్వహించేలా ఎన్నికల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోవూరు ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్ తెలిపారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం కోవూరు మండలానికి సంబంధించి కోవూరు, ఇనమడుగు, పాటూరు సాగునీటి సంఘాలకు సంబంధించి ఎన్నికల అధికారులకు పలు అంశాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలను ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి పారదర్శకంగా నిర్వహించేలా ఎన్నికల అధికారులు తగు చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం ఎన్నికలకు సంబంధించిన మెటీరియల్స్‌ను ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులకు అందజేశారు.

## కన్నుల పండుగగా దీపోత్సవం

**కోవూరుడిసెంబరు, 13 ప్రభాతవార్త :** కోవూరులో వెలసియున్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో మార్గశిరమాసం, త్రయోదశి కృతికోక్షత్రం నందు శుక్రవారం ఆలయంలో దీపోత్స వ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి భక్తిశ్రద్దలతో స్వామి వారిని ఆరాధించారు. ఈ సందర్భంగా రుత్వికులు నాగరాజాచార్యులు ఈ దీపోత్స వ విశిష్టతను మహిళా భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా బట్టేపాటి శివకుమార్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు నాలుగు గంటల పాటు విద్యుత్ కోత



**కోవూరు, డిసెంబరు 13 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు వేగూరు, కోవూరు 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం మరమ్మతులు చేస్తున్న దృష్ట్యా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్న 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ట్రాన్స్‌కో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె. మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సబ్‌డివిజన్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ కోవూరు మండల పరిధిలోని పడుగుపాడు, గంగవరం, పోతిరెడ్డిపాలెం, వేగూరు, కోవూరు పంచాయతీల పరిధిలోని పీఆర్‌ఆర్ కాలనీ, కొత్తూరు, 11 కేవీ గీతాంజలి ఫీడర్ ప్రాంతాల్లో పై వేళల్లో విద్యుత్ సరఫరా ఉండదని,అత్యవసర విభాగానికి సంబంధించిన వారు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## జిల్లాలో మంచి క్రీడాకారులను తయారుచేయాలి



**కావలిరూరల్, డిసెంబర్13 ప్రభాతవార్త :** క్రీడాపోటీలలో క్రీడాకారులకు మంచి మెళకువలునేర్పి మంచి క్రీడాకారులుగా జూడోనందు తయారుచేయాలని ఆంధ్ర ప్రదేశ్ జూడో అసోసియేషన్ రాష్ట్ర సీఈఓ మరియు అధ్యక్షులు నామిశెట్టి వెంకట్ తెలియచేశారు. కావలిపట్టణంలో ఆదిత్య రెస్టారెంట్ లాడ్జినందు శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా జూడో అడహక్ కమిటి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జూడో రాష్ట్ర సీఈఓ మరియు అధ్యక్షులు నామిశెట్టి వెంకట్, శ్రీపొట్టిశ్రీరాములు జూడో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్.కె.ఖాజామస్తాన్‌లుపాల్గొని శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా జూడో అడహక్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా పులిచర్ల సురేష్ అధ్యక్షులుగా గుడిపల్లి మురళి, ఉపాధ్యక్షులుగా తుళ్లూరు సురేష్, సహాయకార్యదర్శిగా గుడిపల్లి శ్రీనును ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నామిశెట్టి వెంకట్ మాట్లాడారు. విద్యార్థులను క్రీడలను, క్రీడాకారులను ఉద్దేశించి అనేక సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడమే కాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలియచేశారు. ఈ సంఘం ద్వారా జిల్లాలో మంచి క్రీడాకారులను తయారుచేసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూడో అసోసియేషన్ సభ్యులు వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, జూడో క్రీడాకారులు, ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

## నెల్లూరుజిల్లా బాలుర, బాలికల కబడ్డీ జట్లు ఎంపిక

**కావలిరూరల్, డిసెంబర్13 ప్రభాతవార్త :** ఉమ్మడి నెల్లూరుజిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన కావలి ఉదయగిరి రోడ్డులోని మినీ స్టేడియంనందు మధ్యాహ్నం 2గంటలకు జూనియర్స్ కబడ్డీ బాలుర, బాలికల జట్లఎంపికలు నిర్వహిస్తున్నట్లు నెల్లూరుజిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ వి.శ్రీనివాసులు, అధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, ఛైర్మన్ ఎన్.శ్రీనివాసకిరణ్, జాయింట్ సెక్రటరీ ఆర్.కృష్ణమూర్తిలు శుక్రవారం తెలియచేశారు. ఈ క్రీడాపోటీలలో పాల్గొనే క్రీడాకారులు 2005 తర్వాత జన్మించి ఉండాలని బాలురు 70కేజీలు, బాలికలు 65కేజీలలోపు బరువు కలిగి ఉండాలని వీరివెంట ఆధార్‌కార్డ్ తీసుకునిరావాలని తెలియచేశారు. ఎంపికైన జట్లు రావులపాలెంలో నిర్వహించే 50వ జూనియర్స్ కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనవచ్చునని తెలియచేశారు. వివరములకు 9440503548, 9298950860 సెల్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## ఉదయ్‌కుమార్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కావలిరూరల్, డిసెంబర్13 ప్రభాతవార్త :** కావలిరూరల్ మండలం సర్వాయపాలెం పంచాయితీకి చెందిన దామిశెట్టి ఉదయ్‌కుమార్ అనారోగ్యకారణంగా నెల్లూరులోని సింహపురి హాస్పిటల్‌నందు చికిత్స పొందుతున్న సందర్భంగా కావలి నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి శుక్రవారం హాస్పిటల్‌కు వెళ్లి ఉదయ్‌కుమార్‌ను పరామర్శించి అనారోగ్యానికి గల కారణాలను అడిగితెలుసుకోవడం జరిగింది. అనంతరం ధైర్యంగా ఉండాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రేస్‌పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి దామిశెట్టి సుధీర్‌నాయుడు, వైయస్‌కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీతారామమ్మను పరామర్శించిన మాజీఎమ్మెల్యే



**కావలి, డిసెంబర్13 ప్రభాతవార్త :** కావలిపట్టణం 25వ వార్డు మాజీ కౌన్సిలర్ నెల్లూరు సీతారామమ్మ ప్రమాదవశాత్తూ గాయపడి నెల్లూరు అపోలో వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న వైసిపి కావలినియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి శుక్రవారం వైసిపి నేతలతో వైద్యశాలకు వెళ్లి ఆమెను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని తెలిపారు. ఆమె భర్త వెంకటేశ్వరరెడ్డిని, కుటుంబసభ్యులతో కొద్దిసేపు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే వెంట వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, మాజీ ఫ్లోర్‌లీడర్ కనమర్లపూడి వెంకటనారాయణ, చెన్ను ప్రసాదరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, అయ్యవారు కృష్ణారెడ్డి, యస్‌వి దయాకర్‌రెడ్డి, దామిశెట్టి సుధీర్‌నాయుడు, వైసిపి నేతలు పాల్గొన్నారు.

## ఒకేదేశం, ఒకేఎన్నిక బిల్లుకు కేంద్రం ఆమోదం అభినందనీయం

### బిజెపి పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం



కావలి, డిసెంబర్13 ప్రభాతవార్త : ఒకేదేశం, ఒకేఎన్నిక బిల్లుకు కేంద్రక్యాబినేట్ ఆమోదం ఎంతైనా అభినందనీయమని బిజెపి కావలిపట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం తెలిపారు. కేంద్రప్రభుత్వం లోక్‌సభలో ఒన్‌నేషన్, ఒన్ ఎలక్షన్ బిల్లుకు ఆమోదం తెలిపిందని అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. లోక్‌సభతోపాటు దేశవ్యాప్తంగా ఒకేసారి అన్ని రాష్ట్రాలలో ఎన్నికలు నిర్వహించాలని ప్రతిపాదన కేంద్రం తీసుకురావడం, క్యాబినేట్ ఆమోదించడం చెప్పుకోదగ్గ విశేషమన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనేది ఈ బిల్లు లక్ష్యమన్నారు. భారతప్రధాని నరేంద్రమోడీ ఆయన మంత్రివర్గం ఈ బిల్లు ఆమోదంలో తీసుకున్న చొరవ గొప్ప విషయమన్నారు. భారతప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్రమోడీకి, ఆయన క్యాబినేట్‌కు కావలి బిజెపి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతుందన్నారు.

## కావలి ఐకాన్ సెల్ఫీపాయింట్‌ను సందర్శించిన రైల్వే డీఈ కృష్ణ

### ఎమ్మెల్యే దగుమాటిని అభినందించిన రైల్వే అధికారి




**కావలి, డిసెంబర్13 ప్రభాతవార్త :** కావలి పట్టణ నడిబొడ్డున అన్నాక్యాంటీన్ ఎదురుగా ఎంతో సుందరంగా రూపొందించిన "ఐ లవ్ కావలి" సెల్ఫీపాయింట్ ఐకాన్‌ను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డితోపాటు రైల్వే డివిజనల్ మేనేజర్ కేడీయస్ కృష్ణలు సందర్శించారు. వందడుగుల జాతీయజెండాను తిలకించారు. జెండావందనం చేశారు. ఈ సెల్ఫీపాయింట్‌లో రూపొందించిన చిత్ర మాలికలను ఆయన వీక్షించారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి మదిలో మెలిసిన ఈ అద్భుత ఐకాన్‌ను చూసిన ఆయన ఎమ్మెల్యేను ప్రశంసలతో ముంచెత్తారు.

## ప్రజల కోసమే గ్రామసభ : తహసీల్దార్ స్ఫూర్తి రెడ్డి

**కొడవలూరు (విడవలూరు), డిసెంబర్ 13, ప్రభాతవార్త :** మండలం వెంకన్నపురం, దామేగుంట గ్రామ సచివాలయాల్లో రెవెన్యూ సదస్సు కార్యక్రమం తహసీల్దార్ స్ఫూర్తి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ సమస్యలు, రేషన్ కార్డులు, ఇతర సమస్యలు గ్రామ సభలో పరిశీలన చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ గ్రామ సభకు ఫెంక్షన్, రేషన్ కార్డులు, భూములు సంబంధించి అర్జీలు సేకరణ పరిశీలన చేసి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీలత, ఆర్ ఐ సునీల్,వీఆర్వోలు , గ్రామ సర్వేయర్ హేమంత్,టిడిపి నాయకులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 80శాతం సబ్సిడీపై శనగ విత్తనాలు పంపిణీకి ప్రభుత్వం ఉత్తర్వులు

**ఉదయగిరి, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** ఉదయగిరి డివిజన్ పరిధిలోని వ్యవసాయ శాఖ ఏడీఏ శుక్రవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఇటీవల కురిసిన పెంగల్ తుఫాన్ వలన ఉదయగిరి సబ్ డివిజన్ పరిధిలోని దుత్తలూరు వరికుంటపాడు మండలంలో శనగ విత్తనాలు పంపిణీకి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఇన్‌ఛార్జి ఏడీఏ పి.చెన్నరెడ్డి తెలిపారు. శనగ విత్తి మొలక దశలో దెబ్బతిని తిరిగి విత్తుకొను రైతులను రైతు సేవా కేంద్రాలలోని గ్రామ వ్యవసాయ సహాయకులు గుర్తించి తిరిగి విత్తనాలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలకు సర్వం సిద్ధం



**ఉదయగిరి, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి మండలంలో శనివారం జరగనున్న సాగునీటి సంఘాల ఎన్నికలకు సర్వం సిద్ధంగా ఉన్నట్లు లింగాల చెరువు ఎన్నికల అధికారి తోట శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ లింగాలచెరువు పరిధిలో కృష్ణారెడ్డిపల్లి, బిజ్జంపల్లి, కొత్తపల్లి, లొంగమనేనిపల్లి ఉన్నాయన్నారు. మొదటగా ఆరుగురిని కమిటీ సభ్యులను ఎన్నుకొని వారిలో నుంచి ముగ్గురు కమిటీ సభ్యులతో రెండు గ్రూపులు చేసి చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక జరుగుతుందన్నారు.

## నేడు దత్తసాయి జయంతి వేడుకలు



**విడవలూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వెలసియున్న శ్రీ దత్త సాయినాధుని జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ సేవకులు ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారికి ఉదయం అభిషేకాలు, అర్చనలు, పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. భక్తులు స్వామివారిని దర్శించుకుని కృపా కటాక్షాలు పొందాలని ఆలయ కమిటీ కోరారు.

## భూ సమస్యల పరిష్కారానికి కృషి..



**వరికుంటపాడు,డిసెంబర్ 13, ప్రభాత వార్త :** మండలంలో నెలకొని ఉన్న రెవిన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని డిప్యూటి తహసీల్దార్ నిమ్మల చెంచయ్య అన్నారు.శుక్రవారం మండల ంలోని తొడు గుపల్లి, తూర్పు పాళెం రెవిన్యూ గ్రామాల్లో రెవిన్యూ సదస్సు ను నిర్వహించి,ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా డిప్యూటి తహశీల్దార్ నిమ్మల చెంచయ్య మాట్లాడుతూ అడం గల్ లో పేర్లు మార్పు,ముటేషన్ ,పాసు పుస్తకాలు,హద్దులు వంటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే,పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమములో టిడిపి నేతలు తెల్లగొర్ల వెంకటయ్య,భాస్కర్‌రెడ్డి విఆర్‌ఓ లు అమ్మలపూడి నారాయణ,కొండా శ్రీనివాసులు,దేవాదాయ శాఖ ప్రతినిధి వెంగబాబు,సర్వేయర్ లు కె.కొండయ్య,నాయబ్, స్థానిక నేతలు మాదినేని వెంగళరావు,నక్కల నాగేశ్వరరావు,నక్కల నాగార్జున ,ధనెంకుల నాగేంద్రబాబు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిమెంటు రోడ్ల నిర్మాణాల్లో నాణ్యతను పాటించండి



**వరికుంటపాడు,డిసెంబర్ 13,ప్రభాతవార్త :** పల్లె పండుగ కార్యక్రమములో భాగంగా గ్రామాల్లో నిర్మిస్తున్న సిమెంటు రోడ్ల లో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని పంచాయతీ రాజ్ డిఈఈ మణికుమార్ అన్నారు.శుక్రవారం మండలంలోని నల్లబోతులవారిపల్లి,రామాపురం గ్రామాల్లో జరగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను డీఈఈ మణికుమార్ పరిశీలించి కాంట్రాక్టర్ లకు పలు సూచనలు తెలిపారు.పనులను త్వరితిగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమములో పంచాయతీ రాజ్ ఎఈ రవీంద్రనాథ్,వర్క్ ఇన్‌స్పెక్టర్ చీదర్ల రమణయ్య,కాంట్రాక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లంపాడులో రెవెన్యూ సదస్సు



**మర్రిపాడు,డిసెంబర్13,ప్రభాతవార్త:** మండలంలోని సచివాలయంలో అల్లం పాడు రెవెన్యూ పరిధిలో ఇన్‌చార్జ్‌త హసిల్దార్ అనిల్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వ హించారు. ఈసదస్సులో భూసమ స్యలపై 56అర్జీలు, సిజెఎఫ్ఎస్, డికెటి పట్టాలు మంజూరు చేయాలని, అదేవిధంగా భూములు లేని వారికి భూములు మంజూరు చేయాలని పలు అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈరెవెన్యూ సదస్సులో వన్ బి అడంగల్ లో తప్పులు , విస్తీర్ణం పేర్లు తప్పులు ఉంటే ఈ సదస్సులో అర్జీలు సమర్పించి సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ఈసదస్సులో వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బీబీజాన్, ఉప సర్పంచ్ కొండప్ప నాయకుడు, టిడిపి మండల కన్వీనర్ ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, రెవెన్యూ సిబ్బంది , సచివాలయ సిబ్బంది, అర్జీదారులు పాల్గొన్నారు.

## పడమటి నాయుడుపల్లిలో హెలికాప్టర్ చక్కర్లు



**మర్రిపాడు,డిసెంబర్13,ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం పడమటి నాయకుడుపల్లి పంచాయతీ గ్రామాల మీదుగా శుక్రవారం హెలికాప్టర్ చక్కర్లు కొట్టింది. తక్కువ ఎత్తులో నుంచి గ్రామంలో మల్లెంకొండయ్య చెరువు పరిసర ప్రాంతాల్లో రెండు రౌండ్స్ కొట్టి వెళ్ళిపోయినట్లు స్థానికులు తెలిపారు. పల్లె ప్రాంతంలో తక్కువ ఎత్తులో హెలికాప్టర్ రావడంతో పొలాల్లో ఉన్న రైతులు గ్రామంలో ఉన్న పిల్లలు ఆకాశం వైపు చూడసాగారు. హెలికాప్టర్ చక్కలు కొట్టడంపై స్థానికులు తీవ్రంగా చర్చించుకుంటున్నారు.

## రైతు వినోద్ బాబు ఆత్మహత్యకు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**గుడ్లూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** గుడ్లూరు మండల పరిధిలోని చేవూరు గ్రామానికి చెందిన నక్క వినోద్‌బాబు అనే యువ రైతు ఆత్మహత్యకు కారణమైన ప్రతి ఒక్కరిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్‌బాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోర్టు వస్తే తమ గ్రామంతో పాటు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని భావించిన వినోద్‌బాబు తనకు ఉన్న మూడు ఎకరాల 50 సెంట్ల భూమిని కోర్టు కోసం అందించిన మూడు సంవత్స రాల నుండి పరిహారం గత ప్రభుత్వ సమయంలో లభించకపోవడం దారుణమని పేర్కొన్నారు. ముఖ్యంగా స్వార్ధ రాజకీయాల కోసం వినోద్‌బాబు ప్రాణాన్ని బలి తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అతనితో భూములు ఇచ్చిన అందరికి పరిహారం లభించిన రాజకీయాల కోసం పరిహారం అందించకపోయిన సమయంలో ఊర్లో అప్పుల పాలై అప్పుల వారికి దూరంగా కావాలిఓల జీవనం సాగిస్తూ మానసిక వేదన అనుభవించారని అన్నారు. ఇలాంటి తరుణంలో గత ప్రభుత్వంలో తనకు తీవ్ర అన్యాయం జరిగిందని భావించిన వినోద్‌బాబు టీడీపీలో చేరిన తదుపరి డిప్యూటీ కలెక్టర్ పద్మావతి టీడీపీలో చేరితే నగదు లభిస్తుందా నీకు పరిహారం ఎలా వస్తుందో చూస్తానని బెదిరించడం అధికారి తన జేబులో నగదు ఇస్తుందా రాజకీయాలు అధికారికి అవసరమా అనే ప్రశ్నలకు ప్రస్తుత ఉన్నతాధికారులు ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని పద్మావతిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరో వైపు టీడీపీ ప్రభుత్వం ఈ సంఘటన వెనుక ఉన్న రాజకీయాలను వెలుగులోకి తీసుకువచ్చి రైతు కుటుంబానికి న్యాయం చేయాల్సి న అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

## మాచవరం తరలివెళ్లిన కార్యకర్తలు

**వలేటివారిపాలెం డిశంబరు 13 ప్రభాతవార్త :** మండలంలోని పలువురు వైసీపీ కార్యకర్తలు మాజీమంత్రివర్యులు ఎం. మహీధర్‌రెడ్డి అభిమానులు శుకృవారం మాచవరం తరలివెళ్లారు.మహీధర్‌రెడ్డి తండ్రిగారైన స్వర్గీయ మానుగుంట ఆదినారాయణరెడ్డి 36వ వర్ధంతి కార్యక్రమాన్ని మాచవరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండలం నుంచి జెడ్పీటసీ అడ్వైజర్ ఇంటూరి హరిబాబు,పరిటాల వీరాస్వామి, గుత్తా ఆంజనేయులు,ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర, పోలినేనిపాలెం మాజీ సర్పంచ్ అనుమోలు రాములు,అనుమోలు వెంకటేశ్వర్లు,అనుమోలు వెంకటస్వామి, కాకు వెంకటస్వామి,సంజీవరెడ్డి, కొండసముద్రం మన్నం రమేష్, ఉప్పలపాడు సర్పంచ్ వింజం వెంకటేశ్వర్లు, కంచర్ల బాలాజి,ఎల్లయిసీ మాల్యాద్రి,పోకూరు సర్పంచ్ తరపున జగదీష్,శాఖవరం సర్పంచ్ గడ్డం మాధవరావు, నలదలపూరు మాజీ సర్పంచ్ మన్నం వెంకటేశ్వర్లు,బాపతు మాలకొండారెడ్డి,కూనిపాలెం దివి వీరయ్య,నలమోతు చంద్రమౌళి అంకభూపాలపురం సర్పంచ్ తరపున పెగడ వెంకటేశ్వర్లు తదితరులు వెళ్లారు.వీరంతా మహీధర్‌రెడ్డికి సంఘీబావం ప్రకటించారు.

## మృతులకు సైతం ఓట్లు

**– కోవూరు సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఇదీ చిత్రం**



**కోవూరు, డిసెంబరు 13 ప్రభాతవార్త :** ప్రభుత్వం సాగునీటి సంఘాలకు సంబంధించి ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది. దీనికి సంబంధించి గత నెలలో ఎన్నికలకు సంబంధించి ఓటర్ లిస్ట్‌లను కూడా విడుదల చేశారు. ఈ నెల 8వ తేది ఈ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం చర్యలు చేపట్టినా అకాల వర్షాలు, వరదల కారణంగా ఈ ఎన్నికలను డిసెంబర్ 14కు వాయిదా వేశారు. కోవూరు మండలానికి సంబంధించి మొత్తం 3 నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. దీనికి సంబంధించి ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు సైతం శిక్షణ కూడా అందజేశారు. అంతవరకు బాగానే ఉన్నా ఈ సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి కోవూరు, పాటూరు, ఇనమడుగు టీసీలకు గానూ ప్రతి టీసీలలో ఐదు సంవత్స రాల క్రితం మృతిచెందిన వారి పేర్లు కూడా ఓటర్ లిస్టులో కానవస్తున్నాయి. దీనికి తోడు ఒక్కొక్క ఓటర్‌కు రెండు టీసీలలో కూడా ఓట్లు ఉండే పరిస్థితి నెలకొంది. సంబంధిత ఇరిగేషన్ అధికారులు రెవెన్యూ అధికారులు సమిష్టిగా ఈ ఓటర్ లిస్టులను తయారు చేసిన దాఖలాలు లేకపోవడంతో ఎప్పుడో చనిపోయిన వారి ఓట్లు కూడా ప్రస్తుతం ఈ ఎన్నికల్లో దర్శనమిస్తున్నాయి. దీనిపై సంబంధిత ఇరిగేషన్ అధికారి మాత్రం అడిగినా ఆశించిన మేర ఆశించిన మేర స్పందన చూపకపోవడం గమనార్హం. మూడు టీసీలకు సంబంధించి అనేకమంది మృతిచెందిన వారి ఓట్లు కూడా ఇందులో ఉండడం గమనార్హం.

## బుచ్చిలో వేడుకగా గంధమహోత్సవం




**బుచ్చి డిసెంబర్ 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం ఖాజనగర్‌లో వున్న ఆస్తానయో ఖాదరియా నుండి రకరకాల మేళతాళాలతో వేడుకగా గంధమహోత్సవం నిర్వహించారు. రకరకాల పూలతో అలకంరించిన గుమ్మటంతో అత్యంత వైభవంగా ఖాజనగర్ నుండి పురవీదులలో ఊరేగింపు నిర్వహించారు. మూడు రోజులు పాటు ఈకార్యక్రమాలు నిర్వహించారు. ఖాజనగర్ నుండి బయలు దేరిన గంధమహోత్సవం తిరిగి ఆస్తానయే చిప్తియాకు చేరుకుంది. పీఠాదిపతి ఖాజా అబుల్ ఇర్ఫాన్‌షా ముహ్మమ్మద్ అబ్దుల్ అజీజ్ ఖాలిది నాయకత్వంలో అన్ని కార్యక్రమాలు నిర్వహించారు. ఆద్మాత్మిక సత్ గురువు హాజరత్‌జ్రర నవాజ్ మహాబూబ్ రహమాని ఖాజా అబుల్ ఫైజా ఖాలిద్ వసూది హైదరాబాద్ కి చెందిన ఆయన శిష్య బృందం అనేక మంది ఖాజనగర్‌లో ఉన్నారని వారు ఇక్కడ వారి పేరిట ఉర్సు చేస్తున్నట్లు తెలిపారు. ఈగంధమహోత్సవంలో అనేక మంది ఆద్యాత్మిక గురువులు పాల్గొంటారు. మూడు రోజులు ఖవ్వాలీల పాట కచ్చేరి,ఆధ్మాత్మిక సభలు, పవిత్ర గ్రంధమైన ఖురాన్ పఠనం జరిగింది. ఇందులో పాల్గోన్న భక్తులందరికి సహపంక్తి బోజనాలు ఏర్పాటు చేశారు.

## మున్సిఫల్ భవన నిర్మాణం పరిశీలించిన చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా



**బుచ్చి డిసెంబర్ 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలకం పంచాయితీలో బెజవాడ గోపాల్‌రెడ్డి పార్కు వద్ద జరుగుతున్న మున్సిఫల్ భవన నిర్మాణాన్ని చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా పరిశీలించారు. నిర్మాణం వివరాలు అడిగి తెలుసుకున్నారు.భవన నిర్మాణం గురించి పలువివరాలు అడిగారు.ఈకార్యక్రమంలో ఆమె వెంట సిబ్బంది ఉన్నారు.

## ఫీజు రీయంబర్స్‌మెంట్ వెంటనే ఇవ్వాలని పిడిఎస్‌యు డిమాండ్




**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 13, ప్రభాతవార్త** శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట పిడిఎస్ యు ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా నిర్వహించారు రాష్ట్రంలో కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం అలాగే ఇప్పుడు ఉన్నటువంటి విద్యాశాఖ మంత్రి లోకేష్ పాదయాత్ర సమయంలో మేము అధికారంలోకి వస్తానే ఫీజు బకాయిలు మొత్తం రద్దు చేస్తాం 77 జీవోని రద్దు చేస్తాం అభివృద్ధి చేస్తాం అని అధికారంలోకి వచ్చి ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులు అవుతున్నా విద్యారంగంలో ఉన్నటువంటి ఒక్క సమస్య కూడా పట్టించుకోకపోవడం సిగ్గుచేటు, ఇప్పటికే కాలేజీలో విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకోలేక అల్లాడిపోతున్నారని విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మబడి, లాంటి పథకాలు రద్దుచేసి విద్యార్థులను ఇబ్బంది పాలుచేశారు.అందువల్ల 340 కోట్ల రూపాయలు ఫీజు బకాయిలు ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ మైనార్టీ బకాయిలు విడుదల చేసి, సంక్షేమ హాస్టల్ లో ఫీజులు లేక ఆరు నెలల నుండి విద్యార్థులు అల్లాడుతున్నారని ఇప్పటికైనా ఎన్డీఏ ప్రభుత్వం పెండింగ్లో ఉన్న బకాయిలు చేయాలని చేయకపోతే భవిష్యత్తులో రాజధాని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## రాజ్యసభ సభ్యులకు చెంచలబాబుయాదవ్ ఘనసన్మానం



**ఉదయగిరి, డిసెంబర్ 13, ప్రభాతవార్త** రాజ్యసభ సభ్యులుగా శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికైన బీదా మస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్య, సాన సతీష్‌ని శాసనసభ ప్రాంగణంలో కలిసి నెల్లూరు జిల్లా మాజీ జడ్పీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చెంచలబాబుయాదవ్ మాట్లాడుతూ బీసీ నాయకులైన బీదా మస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్యలను తిరిగి రాజ్యసభకు పంపటం పార్టీ కోసం గోదావరి జిల్లాలో కష్టపడిన సాన సతీష్‌ని కూడా వారి వెంట రాజ్యసభకు ఎంపీలుగా పంపిన కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈయన వెంట దుత్తలూరు మాజీ ఎంపీపీ, జిల్లా యాదవ సాధికార సమితి కన్వీనర్ కుర్తి రవీంద్ర బాబు, దుత్తలూరు మండల తెలుగు యువత అధ్యక్షులు పాముల మహేష్ ఉన్నారు.

## నీటి సంఘాల ఎన్నికలపై సమీక్ష



**వింజమూరు,డిసెంబర్13,ప్రభాతవార్త:** ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను జనసేనపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుణకల కిషోర్ శుక్రవారం వింజమూరులోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో కలిసి నీటి సంఘాల ఎన్నికలపై సమీక్షించారు. ముందుగా ఎమ్మెల్యేను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ఎపి టిడ్కో చైర్మెన్ ,జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ సూచనలతో 10నియోజకవర్గాల కూటమి ఎమ్మెల్యేలను జనసేనపార్టీ కమిటీ సభ్యులు సంప్రదించి నీటి సంఘాల ఎన్నికలు విజయవంతంగా నిర్వహించేందుకు జనసేనపార్టీ పూర్తిసహాయ సహకారాలు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు అందిస్తారన్నారు. అందులో భాగంగానే కాకర్ల సురేష్‌తో నియోజకవర్గంలోని 8మండలాల ముఖ్య నాయకులు, ఇన్‌చార్జ్లతో కలసి సమీక్షించారు. అందరి భాగస్వామ్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు నడిచి అభివృద్ధికి దూరమైన ఉదయగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు ఎమ్మెల్యేకు తమవంతు సహాయ సహకారాలు అందింస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రుషికేష్‌యాదవ్, రత్నయ్య, రాము, శ్రీను, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, దిలీప్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## మోదీ ప్రవేశపెట్టే పథకాలు అమోఘం

**నెల్లూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త -వైద్యం** ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న ఒక్కొక్క పథకం ఒక వరమని జాతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ కుమార్ కొనియాడారు. శుక్రవారం నగరంలోని 38వ డివిజన్ సోమశేఖరపురంలో ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం ద్వారా 70 ఏళ్ల వృద్ధులని, ఉచిత 5 లక్షల ఆరోగ్య కార్డు నమోదు కార్యక్రమాన్ని ప్రవీణ్ కుమార్ చేపట్టాడు. ఈ సందర్భంగా ఆయన గతంలో పేదవాళ్లు వైద్యం చేయించుకోవాలంటే నగలు, భూమి గాని తాకట్టు పెట్టుకొనో, అమ్ముకొనో వైద్యం చేయించుకునే వారన్నాడు. నరేంద్ర మోదీ ఈ ఆయుష్మాన్ భారత్ పథకం ప్రవేశపెట్టిన తర్వాత నిరుపేదలు ఎవరికి ఆర్థిక భారం పడకుండా ఉండాలని ఉద్దేశంతో 70 దాటిన వృద్ధులు ఆదాయంతో సంబంధం లేకుండా ఎవరైనా నమోదు చేసుకోవచ్చని దేశంలో ఎక్కడైనా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నెట్వర్క్ ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స చేసుకోవచ్చని ఆయన అన్నారు. 70 సంవత్సరాలు వయసు లోపల ఉండే వారికి రేషన్ కార్డు తప్పనిసరి అని, అలాగే ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలకు కూడా ఈ స్కీం వర్తిస్తుందని అన్నారు. మీ దగ్గరలో ఉన్న సీఎస్‌సీ, మీ సేవ సెంటర్స్‌లో, మొబైల్ యాప్ ఇన్‌స్టాల్ చేసుకొని మీరేనమోదు చేసుకోవచ్చున్నారు.రామలింగాపురం, మండల ప్రధానకార్యదర్శి ముసునూరుసుబ్బారావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఇంధన పొదుపు వారోత్సవాలను విజయవంతం చేయండి



**నెల్లూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త–వైద్యం** ఇంధన పొదుపు వారోత్సవాలు నేటి నుండి 20వరకు జరుగుతాయని ఈ వారోత్సవాలను విజయ వంతం చేయాలని విజయవంతం చేయాలని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్ కోరారు. శుక్రవారం స్థానిక విద్యుత్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో విజయన్ మాట్లాడుతూ రాబో యే కాలంలో విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇంధన పొదుపు చర్యల ఆవశ్యకతను వారోత్సవాల ద్వారా అవగా హన కల్పించనున్నామన్నారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ పొదుపు చర్యలు పాటించడం ద్వారా పరోక్షంగా ఎక్కువ విద్యుత్ పారిశ్రామిక, వ్యవ సాయ రంగాలకు అందుబాటులో ఉండి తద్వారా ఉత్పత్తి పెరిగి రాష్ట్రం త్వరితగ తిన అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం వినియోగదారులు వినియోగిస్తున్న ఉపకరణాల స్థానంలో నాణ్యమైన విద్యుత్ తక్కువగా ఉపయోగించుకునే 5 నక్షత్రం కలిగిన విద్యుత్ ఉపకరణాలు వినియోగించడం ద్వారా విద్యుత్ ఆదా అవుతుందన్నారు. విద్యుత్ ఆదా ఎలా చేయాలి తీసుకోవాల్సిన చర్యల గురించి వారోత్సవాల్లో భాగంగా ప్రతి రోజు వివిద రూపాల్లో అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. విద్యార్థులు ఉద్యోగులతో విద్యుత్ భవన్ నుండి కస్తూర్బా కళాశాల పరిషత్ వరకు ర్యాలీని నిర్వహిస్తున్నాము అని అలాగే జరుగుతుందని, 12,15 ఏళ్ల లోపు విద్యార్థులకు ఇంధన పొదుపుపై పెయింటింగ్ పోటీలు, డివిజన్ స్థాయిలోను సెమినార్లు, విద్యార్థులకు విద్యుత్ పొదుపుపై రాత పోటీలు, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో కరపత్రాల పంపిణీ, రూరల్స్ ఏరియా లలో ఎన్జీఓను, జనవిజ్ఞాన వేదిక వారిని కలుపుకుని రైతులకు విద్యుత్ పొదు పుపై అవగాహన, 20న విద్యుత్ భవన్‌లో ముగింపు కార్యక్రమం జరుగు తుం దని తెలిపారు. వారోత్సవాల్లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరా రు. సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ పాల్గొన్నారు.

## 2 వ రోజు శిక్షణా కార్యక్రమం



**బుచ్చి డిసెంబర్ 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రెండో వరోజు జరిగిన శిక్షణా కార్యక్రమంలో స్దానిక సుస్దిరాబివృద్ధి లక్ష్యాల గురించి జరుగుతున్న శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఎ.ప్రసాద్, అబ్జర్వర్ ఎన్‌ఐఆర్‌డి హైదరాబాద్ వారు మరియు ఎ.వై శివ డిస్టిక్ ట్రైనింగ్ మేనేజర్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సుస్దిరాభివృద్ధి లక్ష్యాలు సాధించడంలో సర్పంచ్‌లు,పంచాయితీ కార్యదర్శలు సచివాలయ సిబ్బంది తగిన పాత్ర పోషించాలని తెలియ జేయడమైనది. గ్రామ పంచాయితీల యొక్క సుస్దిర అభివృద్ధి లక్ష్యాలు ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈశిక్షణా కార్యక్రమానికి మండల స్దాయి అధికారులు, అందరు పంచాయితీ కార్యదర్శలు అందరు సచివాలయ సిబ్బంది సర్పంచ్‌లు పాల్గోన్నారు.



## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి : మన్నేటి




**ఉదయగిరి, డిసెంబర్ 13, ప్రభాతవార్త** గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని రెవెన్యూ సదస్సులను ఉదయగిరి మండలంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కొండాయపాలెం పంచాయతీలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంపై ఎంతో నమ్మకంతో ప్రజలు తమ సమస్యలను విన్నవించుకుంటారని అధికారులు ఎంత మాత్రం నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే సమస్యలను పరిష్కరించాలని ఆయన సూచించారు. రైతులు కూడా అధికారులకు సహకరించి తక్షణ న్యాయం పొందే విధంగా ఉండాలని రెవెన్యూ సదస్సులు చక్కటి అవకాశమని గత ప్రభుత్వంలో కంటి తుడుపు చర్యలే తప్ప ఏ భూ సమస్య పరిష్కారం జరగలేదని జరగకపోగా మరింత ఎక్కువ అయ్యాయని ఆయన అన్నారు. వివిధ సమస్యలపై రైతులు ఇచ్చుకున్న అర్జీలను ఉదయగిరి మండల తహశీల్దార్ సుభద్ర ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సదస్సులో రెవెన్యూ అధికారులు, నాయకులు, పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై నెల్లూరు ధర్నాకు తరలివెళ్లిన మాజీ ఎమ్మెల్యే

**కావలి, డిసెంబర్13 ప్రభాతవార్త** అన్నదాతకు అండగా రైతుసమస్యలపై నెల్లూరులో వైసిపి తలపెట్టిన ధర్నాకు కావలి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వైసిపినేతలతో, రైతులతో తరలివెళ్లారు. శుక్రవారం కావలిలోని ఆయన నివాసంనుంచి వైసిపి నేతలతో, రైతులతో నెల్లూరుకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పాలనలో రైతులకు అన్నీకష్టాలేనన్నారు. రైతులకు అండగా జగనన్న పిలుపుమేరకు నెల్లూరులో ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అద్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపి నేతలు కనమర్లపూడి వెంకటనారాయణ, గంధం ప్రసన్నాంజనేయులు, మాల్యాద్రి, దామిశెట్టి సుధీర్‌నాయుడు, పరుసు మాల్యాద్రి, యస్‌వి దయాకర్‌రెడ్డి, నాగేశ్వరమ్మ, కలికి శ్రీనివాసులురెడ్డి, నాయబ్, వైసిపి నేతలు తరలివెళ్లారు.

## భూములకు పరిహారం చెల్లించకపోవడంతో రైతు ఆత్మహత్య

### కావలి ప్రాంతంలో తీవ్ర సంచలనం



**కావలి, డిసెంబర్13 ప్రభాతవార్త** రామాయపట్నం పోర్టుకు భూమిలిచ్చిన రైతుకు పూర్తిగా పరిహారం చెల్లించకపోవడంతో నక్కల వినోద్‌కుమార్(37) శుక్రవారం ఆత్మహత్య చేసుకున్న ఉదంతం తీవ్ర సంచలనం సృష్టిం చింది. గుడ్లూరు మండలం చేవూరి గ్రామానికి చెందిన నక్కల వినోద్‌కుమార్ కావలి పట్టణ సర్వబొట్లవారివీధిలో నివసిస్తున్నాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నా రు. పోర్టుకు ఇచ్చిన భూములకు సంబంధించి మిగిలిన పరిహారం చెల్లించలేదని ఆరోపిస్తూ సెల్ఫీవీడియో కూడా తీసుకున్నాడు. సంబం ధిత అధికారులు స్పందించకపోవడంతో ఆయన ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కావలి ఒన్‌టౌన్ పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని ఆయన స్వగ్రామమైన చేవూరుకు తరలించారు.

## జగన్‌తో ఉలవపాడు జడ్పీటీసీ భేటీ



**ఉలవపాడు, డిసెంబర్ 13, ప్రభాతవార్త** తాడేపల్లిలో జరిగిన ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజా ప్రతినిధుల సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తో సమావేశమైన ఉలవపాడు మండల జడ్పీటీసీ చేవూరి అరుణ పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా మండలంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇసుకను ఏ విధంగా దోపిడి చేస్తున్నది, రేషన్ బియ్యాన్ని అక్రమంగా ఎగుమతి చేస్తుంది వివరించారు. పార్టీ ప్రజా ప్రతినిధులను, సాను బూతి పరులను, రేషన్ డీలర్లపై ఏ విధంగా వేదింపులకు గురి చేస్తుంది వివరంగా తెలియజేశారు. ప్రధానంగా మండలంలోని పార్టీ పరిస్థితులపై చర్చించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యేలు, వైఎస్సార్‌సీపీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు బుర్రా మధుసూదన్‌యాదవ్ ఉన్నారు.

## బుచ్చిలో వృద్ధ దంపతులు ఆత్మహత్యాయత్నం



**బుచ్చి డిసెంబర్ 13 ప్రభాతవార్త** పొలం విషయంలో ఓ వృద్ధ పంతులు ఆత్మహత్యాయత్నానికి పాలుపడిన సంఘటన బుచ్చిరెడ్డిపాళెం మండలంలో చోటు చేసుకుంది. జెండాదిబ్బకు వెళ్ళే దారిలో ఉన్న శివాయి పొలం విషయంలో ఆదంపతులు తమకు అన్యాయం జరిగిందని. మనస్తాపనాకి గుర్రై ఆత్మహత్యాయత్నా పాలు పడగా విషయం తెలుసుకొని వారిని అంబులెన్స్‌లో వైద్యశాలకు తరలించినట్లు స్దానికులు తెలిపారు.

## జనసేనలో ఉంటూ కూటమి ప్రభుత్వాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు



**కోవూరు, డిసెంబరు 13 ప్రభాతవార్త :** జనసేనలో ఉంటూ కూటమి ప్రభుత్వాన్ని భ్రష్టు పట్టించేలా కొందరు ఇంటి దొంగలు దృష్టి పెడుతున్నారని, అటువంటి వారి పట్ల అధిష్టాన వర్గం ప్రత్యేక దృష్టి పెట్టాలని జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి అన్నారు. కోవూరులోని జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను రైతు కుటుంబం నుంచి వచ్చానని, తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి పది మందికి సహాయం చేయాలనే ఆయన ఉద్దేశాన్ని అవగాహన చేసుకుని పార్టీలో చేరానని, తన రాజకీయ ప్రస్థానం జనసేన పార్టీతోనే ప్రారంభమైందన్నారు. తనకు చిన్నతనం నుంచి పవన్‌కళ్యాణ్ అంటే అభిమానమని, ఆయన ఆశయాలు పది మందికి సహాయం చేయాలనే మనస్థత్వం తనను బాగా ఆకట్టుకుందని , అందుకనే జనసేన పార్టీలో చేరి పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తున్నానన్నారు. తమ పార్టీలో ఉన్న కొందరు తనకు ఇబ్బందులు చేయాలనే ఉద్దేశంతో తన ఫోటో ఆధార్ నెంబర్‌తో తెలుగుదేశం పార్టీలో సభ్యత్వంను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఈ విషయాన్ని తమ పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ దృష్టికి పెద్దలు టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌బాబు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. జనసేన పార్టీలో ఉన్న పార్టీని భ్రష్టు పట్టించే వారిపై అధిష్టానవర్గం దృష్టి సారించి ఒక విచారణ చేయించి అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. తాను జనసేన పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్నానే తప్ప పార్టీలు మారే పరిస్థితి లేదన్నారు. పవన్‌కళ్యాణ్ ఆశయాలు నచ్చే పార్టీలో చేరానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. జనసేన పార్టీలో ఉంటున్న ఇంటి దొంగలను అధిష్టాన వర్గం గుర్తించి అటువంటి వారిపై పార్టీ పరంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. తన పేరు శ్రీనివాసులురెడ్డి అయితే తెలుగుదేశం పార్టీ సభ్యత్వం సీహెచ్ శ్రీనివాసులురావు రెడ్డి అని నమోదు చేశారన్నారు. ఇటువంటి కుటిల ప్రయత్నాన్ని పార్టీ అధిష్టాన వర్గం సీరియస్‌గా తీసుకోవాలని ఈసందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు అల్తాఫ్, తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టులపై దాడి చేసినవారిని కఠినంగా శిక్షించాలి




**నెల్లూరు,డిసెంబరు13 ప్రభాతవార్త–విద్య** జర్నలిస్టులపై దాడి చేసిన వారికి కఠినంగా శిక్షించాలని ఏపీయూడబ్ల్యూజే నాయకులు డిమాండ్‌చేశారు. పులివెందుల నియోజకవర్గం వేముల మండలంలో నీటి సంఘాల ఎన్నికల కవరేజీకి వెల్లిన జర్నలిస్టులపై జరిగిన దాడికి నిరసనగా శుక్రవారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నగరంలోని స్దానిక గాంధీబొమ్మ సెంటర్‌లో కొవ్వొత్తుల ర్యాలీతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాటాడుతు జర్నలిస్టులపై మూకుమ్మడిగా దాడికి పాల్పడటం విచారకరమన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా జర్నలిస్టులపై దాడులుమాత్రం ఆగటం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. దాడికి పాల్పడిన వారిపై హత్యాయంత్నం కేసులు నమోదు చేయాలని డిమాండ్‌చేశారు. జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేకచట్టం తీసుకువచ్చి పక్కాగా అములుపరచాలన్నారు. ప్రపంచలంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించేది జర్నలిస్టులు మాత్రమేనని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్రకార్యదర్శి జయప్రకాష్, ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు వలూర్లురు వెంకటేశ్వర్లు, టి.రమేష్‌బాబు, జిల్లా కార్యదర్శి మస్తాన్‌రెడ్డి, సామ్నా జిల్లా కార్యదర్శి హనోక్, సభ్యులు ముజు, మాల్యాద్రి, వెంకట్రావు, బాల, బాబి,శ్రీను,యెగానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత వ్యవసాయంతోనే స్థిరమైన ఆర్థిక వృద్ధి

### - మత్స్య కళాశాల డీన్ ఎ. బాలసుబ్రమణ్యం




**ముత్తుకూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త** ప్రతి రైతు సమీకృత వ్యవసాయంతోనే స్థిరమైన ఆర్థిక వృద్ధి చెందుతాడని మత్స్య కళాశాల డీన్ ఎ. బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. శుక్రవారం ముత్తుకూరులోని మత్స్య కళాశాల, ఐసిఏఆర్ సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ ఎడ్యుకేషన్ వారు సంయుక్తంగా వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీన్ డా. ఎ. బాలసుబ్రమణ్యం, ప్రిన్సిపల్ డా. శ్రీనివాస్ జహగీర్దార్, సైంటిస్ట్, నోడల్ అధికారి ఐసిఎఆర్ – సిఐఎఫ్ఈ ముంబై డా. మురళీధర్ తదితరులు కలిసి విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు జీవనోపాధి మెరుగుపర్చటానికి అవసరమైన వివిధ నూతన సమీకృత వ్యవసాయ పద్ధతులు చేపలు, వరి మిశ్రమ పెంపకం, చేపలు, బాతుల మిశ్రమ పెంపకం, చేపలు కోళ్ళు మిశ్రమ పెంపకం, చేపలు – గొర్రల మిశ్రమ పెంపకం, బయోఫ్లోక్ టెక్నాలజీ అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వర్క్‌షాప్‌లో పాల్గొన్న రైతులందరికి సమీకృత వ్యవసాయానికి అత్యవసరమైనా మెటీరియల్స్ అనగా ఖనిజ మిశ్రమం, కోళ్ళ పిల్లలు, నీటి పరీక్ష కిట్లు, ఫీడ్ బ్యాగ్ ఇన్‌పుట్‌లను అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అతిధులుగా ఆంధ్ర ప్రదేశ్ మత్స్య విశ్వవిద్యాలయ అధికారులు డా. కె. ధనపాల్, డా. ఎన్. మధవన్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సైదాపురంలో ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమం



**సైదాపురం, డిసెంబర్ 13, ప్రభాతవార్త** ఇటీవల కురిసిన వర్షాలకు ప్రజలు ఎటువంటి అంటువ్యాధులకు గురి కాకుండా ఉండేందుకు సైదాపురం గ్రామ సర్పంచ్ వెందోటి శారదమ్మ, ఉప సర్పంచ్ బొలి గర్ల శివకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి శశిఇంద్రాని, సచి వాలయ సిబ్బంది శుక్రవారం పంచాయతీ పరిధిలో ఉన్న అరుంధతియ వాడ, బీసీ కాలనీల్లో నిల్వ ఉన్న గుంటల్లో, సైడు కాలువల్లో బురద నీటిపై బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఏఎన్ఎంలు గౌరిపార్వతి, శ్రీలత, సచివాలయ సిబ్బంది ఉన్నారు.